## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



వెంకటాపురం సత్యసాయి ఎంక్లేవ్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబితా కిశోర్

**మల్కాజిగిరి, మే 22:** సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా కిశోర్ సూచించారు. గురువారం సత్యసాయి ఎంక్లేవ్‌లో రూ. 38 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నరసయ్య గౌడ్, రాఘవేంద్ర ,యాదయ్య, కోటిలింగం, శీలయ్య ,మనోహర్ గుప్తా, సూర్యం, నాయకులు అనిల్ కిశోర్, సయ్యద్ మోసిన్, జామేదార్, మురళి గౌడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



పెంటారెడ్డి కాలనీలో పాదయాత్ర చేస్తూ డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**మల్కాజిగిరి, మే 22:** డ్రైనేజీ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పెంటా రెడ్డి కాలనీలోని డ్రైనేజీని కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై పారుతుండడంతో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కృష్ణమాచారి ,శేఖర్, ఇమ్రాన్ కాలనీవాసులు, నాయకులు యాదగిరి గౌడ్ ,ప్రేమ్ కుమార్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**చర్లపల్లి, మే 22:** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుషాయిగూడ సాయినగర్‌కు చెందిన తోట దేవేందర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందజేశారు.



దేవేందర్‌కు చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌గౌడ్

# ఘనంగా హనుమాన్ జయంతి

*జోన్‌బృందం:* ఉప్పల్ ,మేడ్చల్ ,మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలోని గురువారం హనుమాన్ జయంతిని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు పలువురు అన్నదానం చేశారు.పలు చోట్ల యువకులు ర్యాలీని నిర్వహించారు.




మేడ్చల్ : అలియాబాద్ గ్రామం నుంచి బయల్దేరిన హనుమాన్ మాలాధారులు



నేరేడ్‌మెట్: ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవా శ్రీ సంకట విమోచన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



మల్లాపూర్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్



రామంతాపూర్:చిల్కానగర్‌లోని చిలుకేశ్వర స్వామిగుట్టలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి.



ఘట్‌కేసర్: శివారెడ్డిగూడలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి



ఘట్‌కేసర్ గీతామందిర్‌లో అన్నదానం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



రామంతాపూర్: ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్.



మేడ్చల్: అన్నదానంలో పాల్గొన్న దాత సోమేశ్ యాదవ్



అంధ విద్యార్థులకు సరుకులు, బెడ్, దిండ్లు అందజేస్తున్న సభ్యులు

## అంధ విద్యార్థులకు అండగా ఉంటాం

**మల్కాజిగిరి, మే 22:** అంధ విద్యార్థులకు అండగా ఉంటామని సంకల్ప సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు అన్నారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని 30 మంది అంధ విద్యార్థులకు సంకల్పం ఎన్జీవో ఆధ్వర్యంలో వారికి పరుపులు, దిండ్లుతో పాటుగా వారికి అవసరమైన నిత్యావసర సరకులను అందజేశారు. కార్యక్రమంలో సంకల్ప సభ్యుల డా.వెంకట్, లక్ష్మణరావు, కొత్త కల్పన, రజిత, సుప్రియా, బింద్రా తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్ కాలనీ రామగిరిలోని కల్యాణ కామేశ్వరి నవశక్తి ఆలయ బ్రహ్మోత్సవాల పూజల్లో పాల్గొన్న మండల సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి

## హజ్ యాత్రికులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**మల్లాపూర్, మే 22 :** హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీ నుంచి హజ్ (పవిత్ర స్థల సందర్శన) యాత్రకు వెళ్తన్న మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇబ్బాల్ను కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో డైమండ్ హిల్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.



**చర్లపల్లి, మే 22 :** డివిజన్ పరిధిలోని ఎంఎంఆర్ కాలనీ, చక్రీపురంలో కొమురవెల్లి పాలక మండలి మాజీ చైర్మన్ పర్వటకం లక్ష్మారెడ్డి ఇంట్లో శుభకార్యానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు

## గ్రామాలను సందర్శించిన బిహార్ సర్పంచ్‌ల బృందం





మేడ్చల్ మండలంలోని రాజ బొల్లారం గ్రామాన్ని సందర్శించిన బిహార్ రాష్ట్ర సర్పంచుల బృందం

**మేడ్చల్ రూరల్, మే 22:** గ్రామ పంచాయతీల పరిపాలనను తెలుసుకోవడానికి బిహార్ రాష్ట్రానికి చెందిన సర్పంచుల బృందం మేడ్చల్ మండలంలోని పలు గ్రామలను గురువారం సందర్శించారు. రాష్ట్రంలోని ఎన్ఐఆర్డీలో శిక్షణ తీసుకోవడానికి విచ్చేసిన బిహార్ రాష్ట్రంలోని సర్పంచులు శిక్షణలో భాగంగా మండలంలోని రాజ బొల్లారం గ్రామానికి 50 మంది నూతనకల్ గ్రామానికి 50 మంది విచ్చేసి పంచాయతీ పనితీరును తెలుసుకున్నారు. అందులో భాగంగా ముందుగా పంచాయితీ రికార్డులను చూసి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లోని నర్సరీలు, పల్లె ప్రకృతి ఘనాలను, వైకుంఠధామం,సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు.

**సంతృప్తి వ్యక్తం చేసిన సర్పంచుల బృందం**

గ్రామాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైకుంఠధామాలు ఎంతో బాగున్నాయని బిహార్ రాష్ట్ర సర్పంచ్ల బృందం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వైకుంఠధామాలు ఆహ్లాదకరణ వాతావరణంలో ఉండటం బాగుందని కితాబ్ ఇచ్చారు. గ్రామాల్లో నర్సరీల రూపకల్పన అద్భుతమని, గ్రామాల వారీగా నర్సరీలు ఉండటంతో మొక్కలు నాటుకొని చెట్లను అధికంగా పెంచే ఆలోచన ఆచరించదగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎంపీఓ సునీత, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వినూత్న, పంచాయతీ కార్యదర్శులు రవీందర్ రెడ్డి, ఉమాదేవి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షం..అన్నదాత ఆగం

- కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం
- కాంటాలు వేయడంలో అధికారుల నిర్లక్ష్యం
- నిండా మునుగుతున్న రైతులు



ఎదులాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు

**ఘట్‌కేసర్, మే 22:** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకుండా జాప్యం చేస్తుండడంతో అకాల వర్షాలు పడి ఆగమైతున్నామని ఎదులాబాద్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధి ఎదులాబాద్, మాదారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలరోజుల క్రితం ప్రారంభించినప్పటికీ ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేస్తుండడంతో రైతులు ఇబ్బంది లు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత పేరుతో తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారు.దీంతో అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి ముద్దై పనికి రాకుండాపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టి సిద్ధం చేసినా కొనుగోలు చేస్తారనే నమ్మకం పోయిందని రైతులు వాపోయారు.ఇకనైనా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### ధాన్యం కొనుగోలుపై ఎవరికీ పట్టింపు లేదు



ఎదులాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో లేబర్ మెయింటెనెన్స్‌పై అధికారుల పర్యవేక్షణ లేదు. ధాన్యం కొనుగోలుపై ఎవరికీ పట్టింపు లేదు. గతంలో కురిసిన వర్షం కారణంగా 20 బస్తాల ధాన్యం కాలువలో కొట్టుకుపోయింది. మిగిలిన ధాన్యాన్ని తూకం వేసేందుకు సిద్ధంగా ఉంచిన, టోకెన్ ఇచ్చి పది రోజులు దాటింది. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఇక్కడ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

**- నడిమింటి వెంకటేష్, రైతు, ఎదులాబాద్.**

### అధికార పార్టీవారిదే ధాన్యం కొంటున్నరు



అధికార పార్టీ వాళ్ల ధాన్యాన్నే కొంటున్నరు. అదేంటని అడిగితే పక్కకు పెట్టిస్తున్నరు. ఆరు నెలల చేత ఆగమైంది. పది రోజుల కింద టోకెన్ ఇచ్చినప్పటికి తూకం వేయలేదు. లేబర్ లేకనే ప్రాబ్లం వస్తుంది అంటున్నారు. అధికారులు విచారణ జరిపి అందరి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూడాలి.

**-నీరుడు లక్ష్మణ్, రైతు, ఎదులాబాద్**

### కొనుగోలుకు చర్యలు తీసుకుంటాం



రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే కొను గోలు చేసేందుకు ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నం. ఎదులాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 15,352 క్వింటాళ్ల ధాన్యాన్ని 190 మం ది రైతుల నుంచి కొనుగోలు చేసినం.ధాన్యం కొనుగోలు కేం ద్రంలో ఉన్న మరో 10 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనాల్సి ఉంది. త్వరగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

**- సుగుణ బాయి, మేనేజర్, జిల్లా పౌర సరఫరాల శాఖ**

## వ్యక్తి ఆత్మహత్య

**మేడ్చల్, మే 22 :** ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం...శామీర్‌పేటలోని పెద్దమ్మ కాలనీలో నివాసముండే రాచకొండ నరేందర్ (47) క్షౌరవృత్తి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య గల కారణాలు తెలియ రాలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## నందనవనం పార్కులో సూచిక బోర్డు ఏర్పాటు

**జవహర్‌నగర్, మే 22:** నందనవనం పార్కు ప్రభుత్వానిదేనని, కొందరు అక్రమార్కులు సర్కారు స్థలాలు కబ్జాచేయాలని చూస్తున్నారని, అలాంటి వారిని వదిలి పెట్టేప్రసక్తే లేదని తహసీల్దార్ సుచరిత హెచ్చరిం చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ఆనంద్‌నగర్‌కాలనీలోని నందనవనం పార్కు సర్వే నెం. 510 భూమిలో తహసీల్దార్ ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయేంద్రసాయి సమక్షంలో ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రవి, సాయి పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆత్మబంధవుడు భాగ్యరెడ్డి వర్మ

**మేడ్చల్ కలెక్టరేట్,మే 22:** కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం భాగ్యారెడ్డి వర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు భాగ్యారెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి వినోద్‌కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఝాన్సీ రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ సాంబ శివ రావు, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి కాంతమ్మ , షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ అధికారి శ్రీబాబు మోసెస్, సిబంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో భాగ్యరెడ్డి వర్మ జయంతిలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్లు రాధికా గుప్తా విజయేందర్‌రెడ్డి, అధికారులు

**జవహర్‌నగర్:** అణగారిన వర్గాల ఆత్మబాంధవుడు భాగ్యరెడ్డి వర్మ అని కమిషనర్ ఎన్ వసంత అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్ కమిషన్ వసంత ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు.అనంతరం కార్యాలయంలో భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈఈ మాధవచారి, మేనేజర్ నగేష్‌బాబు, ఆర్ఓ వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



జవహర్‌నగర్: భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కమిషనర్ వసంత

## ముంపు సమస్యను త్వరలో పరిష్కరిస్తాం





జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద డ్రైనేజీ పరిశీలిస్తున్న అధికారులు, కార్పొరేటర్ శాంతి

**రామంతాపూర్, మే 22 :** జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద చిన్న వర్షం వచ్చినా మోకాళ్ల లోతునీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు. బుధవారం అధికారులతో కలిసి డ్రైనేజీని పరిశీలించారు.జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం దిశగా పనులు చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ డీఈ బాలకృష్ణ,ఏఈలు కీర్తి వినీత్ వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ ,నాయకులు భూపాల్ రెడ్డి. రాంబాబు, నారాయణరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతున్న యువకులు అరెస్ట్

**మల్కాజిగిరి, మే 22:** గంజాయి తాగుతున్న వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ గణేష్ కథనం ప్రకారం... వాణీనగర్‌లో బుధవారం రాత్రి యువకులు గంజాయి తాగుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయంగా సమాచారం అందింది.వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి బరిగేలాశివ కుమార్, మక్కనోళ్ల పవన్ కుమార్, కన్నా సాయి హేమంత్, కాదమని నందులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 10 గ్రాముల గంజాయి,సెల్‌ఫోన్లను స్వాధీనం తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి విక్రయించిన పరుశురాం పరారీలో ఉన్నాడు.

## మారిన విద్యుత్ అధికారులు నంబర్లు

**మేడ్చల్, మే 22:** మేడ్చల్ విద్యుత్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నంబర్లు మారాయని, వినియోగదారులు అత్యవసర సర్వీసుల కోసం మారిన నంబర్లకు ఫోన్ చేయాలని ఏడీఈ రాజ మల్లేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

| | |
|---|---|
| డీఈ | 8712472560 |
| ఏడీఈ | 8712472532 |
| ఏఈ, గుండ్లపోచంపల్లి | 8712472565 |
| ఏఈ, మేడ్చల్ టౌన్ | 8712472574 |
| ఏఈ, మేడ్చల్ రూరల్ | 8712472575 |
| లైన్ ఇన్‌స్పెక్టర్, మేడ్చల్ టౌన్ | 8712472578 |
| లైన్ ఇన్‌స్పెక్టర్, మేడ్చల్ టౌన్ | 8712472579 |
| లైన్ ఇన్‌స్పెక్టర్, మేడ్చల్ రూరల్ | 8712472580 |
| లైన్ ఇన్‌స్పెక్టర్, మేడ్చల్ రూరల్. | 8712472581 |
| లైన్ ఇన్‌స్పెక్టర్, మేడ్చల్ రూరల్ | 8712472582 |
| లైన్ ఇన్‌స్పెక్టర్, గుండ్లపోచంపలి | 8712472597 |
| లైన్‌మెన్, మేడ్చల్ టౌన్ | 8712472583, |
| లైన్‌మెన్, మేడ్చల్ టౌన్ | 8712472584 |
| లైన్‌మెన్, మేడ్చల్ రూరల్ | 8712472585 |
| లైన్‌మాన్, గుండ్లపోచంపల్లి | 8712472601 |
| ఫోర్ మాన్, గుండ్లపోచంపల్లి | 8712472590 |